


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 24, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## హుటాహుటిన ఢిల్లీకి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణకు కొత్త అధ్యక్షుడి ఎంపిక ఘట్టం చివరి అంకానికి వచ్చినట్లు తెలుస్తోం ది. పార్టీలో ఇప్పటికే బిజెపి రాష్ట్ర అ ధ్యక్ష నియామకం విషయంలో వర్గాలుగా విడిపోయి ఎవరికి తోచింది వా రు మాట్లాడడం, అనవసర ప్రచారం జరుగుతుండడం పార్టీ అధిష్ఠానికి తలనొప్పిగా మారింది. రానున్న నాలుగైదు రోజుల్లోనే కొత్త అధ్యక్షుడి ఎంపికను ప్రకటించేందుకు దాదాపు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కార్యక్రమాలన్నింటిని పూర్తి చేసుకుని ఆఘమేఘాల మీద ఢిల్లీకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలోని బిజెపి అధిష్ఠానం రాష్ట్ర అధ్యక్ష ఎంపికపై కసరత్తు పూర్తి చేయడంతో కిషన్‌రెడ్డితో ఈ విషయాలు చర్చించి త్వ రగా కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. ఇందుకే ఆయన ఢిల్లీకి ఆకస్మికంగా వెళ్లారని చర్చ జరుగుతోంది. కొత్త అధ్యక్షుడి నియామకంపై పార్టీలో కీలకంగా ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవల ఒకటి రెండు సార్లు రాష్ట్ర అధ్యక్ష పదవిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకరకంగా పార్టీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారడంతో ఈ అంశాలను సైతం కమలం పెద్దలు చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర బిజెపి కొత్త అధ్యక్షుడిని రాష్ట్ర కమిటీ నియమిస్తే రబ్బర్ స్టాంపే అవుతారని, అదే కేంద్ర కమిటీ నిర్ణయిస్తే బాగుంటందని నేరుగా రాజాసింగ్ వ్యాఖ్యానించడం పార్టీ నాయకత్వాన్ని ఇరకాటంలో పెట్టినట్లు అయ్యింది. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడి నియామకం పూర్తయినందున ఆయన ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం ఆ ఎంపికైన వ్యక్తికి వ్యతిరేకంగా ఉండడం అంటే పార్టీ నియమావళిని ఉల్లంఘించినట్లే అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. పార్టీలోని కొందరు బయటకు వెళ్లకపోతే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి ఎలా వస్తుందని ఆయనే స్వయంగా నాయకత్వాన్ని ప్రశ్నించారు. ఇదిలావుంటే తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా తాను కేంద్ర మంత్రిగా ఉన్నానని, రాష్ట్ర అధ్యక్ష పదవి తనకు ఇస్తారని తాను అనుకోవడం లేదని, ఒక వేళ ఇస్తే కాదనని స్పష్టం చేశారు. తనకు అధ్యక్ష బాధ్యతలు ఒకసారి అప్పగిస్తే ఎలా పని చేశానో పార్టీ అగ్రనాయకత్వానికి తెలుసునని, ఇప్పుడు ఎవరికి ఇస్తారు అనేది పార్టీ అధిష్ఠానమే చూసుకుంటుందని పేర్కొన్నారు. మరో వైపు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎవరిని ఎంపిక చేయకుండా ఇలా పార్టీ అధిష్ఠానం నాన్చుడి ధోరణి సరికాదని పార్టీ క్యాడర్‌లోనూ నిరుత్సాహం వ్యక్తమవుతోంది. కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించినా ఇంకా మరికొన్ని జిల్లాలకు నియమించాల్సి ఉంది. అధ్యక్ష పదవికి పలువురు పోటీపడుతుండడంతో ఎవరికి ఇవ్వాలనేది తేలాల్సి ఉంది. అయితే పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు ఇప్పటికే ఎంపిక దాదాపు పూర్తయ్యిందని చెబుతున్నారు. ఇటీవల మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ కుటుంబ సమేతంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఢిల్లీలో కలిశారు. ఈ పరిణామంతో ఆయన పేరు రాష్ట్ర అధ్యక్ష పదవికి దాదాపు ఖరారైనట్లేనని చర్చించుకున్నారు.

## వడగళ్ల వానతో పంట నష్టం

# సీఎం చంద్రబాబు ఆరా



రాయలసీమ జిల్లాల్లో వడగళ్ల వానలు

అనంతపురంలో రైతుల ఆత్మహత్యాయత్నం

మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

పంట నష్టంపై సమీక్ష

అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయి తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు అరటి రైతులు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జంపల్లిలో జరిగిన ఈ సంఘటనపై ఆయన జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా, ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. మరింత మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా జరిగిన పంట నష్టంపై సమగ్ర సమీక్ష జరిపారు. కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లోని 40 గ్రామాలలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు నివేదించారు. దాదాపు 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వారు వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ప్రభుత్వం రైతులకు

(మిగతా 2వ పేజీలో)

### పోసానికి బెయిల్ మంజూరు



ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఊరట కలిగింది. గుంటూరు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. సిఐడి నమోదు చేసిన కేసులో పోసానికి బెయిల్ లభించింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టు బుధవారం విచారణ జరిపి తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. తిరిగి శుక్రవారం విచారణ జరిపి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని, తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ న్యాయవాదుల ద్వారా సిఐడి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు తీర్పును వాయిదా వేసింది. కాగా, పోసానిని ఫిబ్రవరి 26న హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఎపిలో ఆయనపై 19 కేసులు నమోదైనట్టు తెలుస్తోంది.

## ‘ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో తెలుసా?’



సూర్యాపేట జిల్లా: కేటీఆర్ ఓ పిలగాడంటూ వ్యాఖ్యానించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పదేళ్లు దక్షిణ తెలంగాణను కేసీఆర్ ముంచాడని.. కేటీఆర్‌కు జిల్లాకు వచ్చే హక్కే లేదంటూ వ్యాఖ్యానించారు. పాలకవీడు మండలం జానపహాడ్ లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో జగదీష్ రెడ్డికి తెలుసా అంటూ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు జిల్లా పరిషత్‌లను గెలుస్తాం. ఎస్‌ఎల్‌బీసీ సొరంగాన్ని వైఎస్సార్ చొరవతో ప్రారంభించుకున్నాం. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం బాధాకరం. ఎస్‌ఎల్‌బీసీ సొరంగంపై రేపు(సోమవారం) సీఎం సమీక్షించనున్నారు. 85 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెల్లంలను కేసీఆర్ పూర్తి చేయలేదు” అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 30న ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తున్నామని.. సీఎం చేతుల మీదుగా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. 80 శాతం ప్రజలు రేషన్ బియ్యాన్ని తినడం లేదు. రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు అమ్ముకుంటున్నారు. తెలంగాణలో 84 శాతానికి సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నాం” అని ఉత్తమ్ తెలిపారు.



## జస్టిస్ వర్మపై దర్యాప్తు... కీలక దశకు

### త్వరలో సీజేఐకి నివేదిక

### ఆరోపణలు తేలితే ఉద్వాసన!

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నగదు దొరికిన ఘటనపై దర్యాప్తు కోసం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ చురుగ్గా వ్యవహరిస్తోంది. తొలి దశ దర్యాప్తును ఇప్పటికే పూర్తిచేసింది. విచారణ కీలకమైన రెండో దశకు

(మిగతా 2వ పేజీలో)

## రైతుల పట్ల బిఆర్ఎస్‌ది కపటప్రేమ

ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశాం

25,35,964 మంది రైతులకు 20,616.89 కోట్లు రుణమాఫీ

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల





## డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

నేడు గ్రాంట్ల అభ్యర్థనలపై సిఎం ప్రతిపాదనలు

శాసనసభలో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు



## ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం!

### రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌షాపుల ద్వారా పేదలకు పంపిణీ

హైదరాబాద్: రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఏప్రిల్ నెల కోటా కింద అదే నెల ఒకటో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. అయితే ఉగాది సందర్భంగా ఈ నెల 30న పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గం హుజూర్‌నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పంపిణీ

(మిగతా 2వ పేజీలో)

# తాజ్‌పూర్‌లో ఆర్‌ఎస్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

## ఇఫ్తార్ విందులు నిర్వహించడం ఆధ్యాత్మిక సామాజిక ప్రగతి సాధ్యం: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా మైనార్టీ సోదరులకు (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఇఫ్తార్ విందుల లో ప్రార్థనలు,దైవ ధ్యానం ఆధ్యాత్మిక ప్రగతికి సహాయపడుతుందని. ప్రజలు కలిసి ప్రార్థన చేయడం ద్వారా దైవభక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు, నిత్యవసర వస్తువుల పంపిణీ సామాజిక కార్యకలాపాలు ఇవి సామూహిక ఐక్యత, పేదలకు సహాయం, ఆధ్యాత్మిక ప్రగతి, సంస్కృతిక వైవిధ్యాన్ని పెంపొందిస్తాయని. ఇఫ్తార్ విందులు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక సామాజిక ప్రగతిని సాధిస్తారని తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మైనార్టీ నాయకులు మాట్లాడుతూ. రంజాన్ పర్వదినాన రోజా (ఉపవాసం) ఉన్న వ్యక్తులకు ఇస్తారు చేయించడం ఇస్లాంలో చాలా గొప్ప పుణ్యకార్యంగా పరిగణించబడుతుంది, ఎవరైతే ఉపవాస దారిని ఇఫ్తార్ చేయిస్తారో అతనికి యొక్క పుణ్యం లభిస్తుందని, వారి జీవితంలో సంపద మరియు శాంతిని కేంద్రం తీస్తుందని మా ఇస్లాం మతంలో ఉంది అని అన్నారు. గ్రామ ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న ప్రముఖ నాయకులు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా (ఆర్ ఎస్ కె ) ఫౌండేషన్ సేవలను కొనియాడారు. భువనగిరి మండల వ్యాప్తంగా, విద్యార్థులకు, నిరుపేదలకు, కులమతాలకతీతంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఫౌండేషన్ తో మాకు అందిస్తున్న ఎన్నో సేవలు మాకు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, గ్రామ ప్రజలు, గ్రామ మాజీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, భువనగిరి మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అధ్వానంగా మారిన అల్మాస్‌గూడ, గుర్రంగూడ ప్రధాన రహదారి

## మెయిన్ రోడ్డును మరమ్మత్తు చేయించాలని కేఎల్ఆర్‌కు వినతి




బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట్ మున్సిపల్ పరిధి అల్మాస్ గూడ శి వాలయం (26 డివిజన్ )నుండి శ్రీ శ్రీ హెూమ్స్ ,న్యూ తిరుమల నగర్ ,హను మాన్ నగర్ , ఎమ్మార్ ఆర్ కాలనీ ,శ్రీ సాయి హెూమ్స్ ,(24 డివిజన్) వెంకటే శ్వర కాలనీ , ఏ ఆర్ సి ఆర్ కాలనీ ,విశాఖ నగర్ ,జయశంకర్ కాలనీ ,వై ఎస్ ఆర్ నగర్ వరకు ఉన్న మెయిన్ రోడ్ ను మెట్రో వాటర్ వర్క్స్ పైప్ లైన్ కోసం తవ్వేసి దాదాపు రెండు సంవత్స రాలు దాటి పోయిన ఇంకా సంబంధిత కాంట్రాక్టర్ రోడ్ వేయకుండా వదిలేయ టంతో రోడ్డంతా గుంతలమయం మారిందని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ( కె.ఎల్.ఆర్ )కు తెలియజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ కు వినతి పత్రాన్ని అందజేస్తూ... వాహన దారులు ,అటు ఇటుగా వెళ్లే వివిధ కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా ఈ రోడ్ అల్మాస్ గూడ ,గుర్రం గూడ గ్రామాలకి లింక్ రోడ్డని, ఈ రోడ్ మీదుగా రోజూ కొన్ని వేల వాహన దారుల రాకపోకలు సాగిస్తాయన్నారు. కాబట్టి అస్తవ్యస్తంగా మారిన రోడ్ ని బాగు చేయించాలని కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి ని కోరడం జరిగిందని నవారు మల్లారెడ్డి తెలిపారు. కేఎల్ఆర్ ను కలిసిన వారిలో మల్రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు ,కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా నవారు మల్లారెడ్డి , బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, స్థానిక కాల నీ వాసులతో కలసి ఉన్నారు. కాలనీవాసుల వినతి పత్రంపై కేఎల్ఆర్ సానుకూలంగా స్పం దించి వెంటనే సంబంధిత స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి రోడ్ బాగు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవారు మల్లారెడ్డి ,బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ,శ్రీ హిల్స్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ,శ్రీ శ్రీ హెూమ్స్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి నరసింహ్మారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు పార్టీలకు అతీతంగా రాజకీయంగా ఎదగాలి

## పోటీ చేసే ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవాలి
## వైశ్యుల ఐక్యత-సత్తా చాటాలి
## పేద వైశ్యులను వైశ్య కార్పొరేషన్ ఆదుకోవాలి
## సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలి






కీసర,వార్త మిర్రర్, మార్చ్ 23:మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బెలిదె రమేష్ గుప్త అధ్యక్షతన కీసరగుట్ట శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం లోని కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సత్రం శాశ్వత గౌరవాధ్యక్షులు చింతా బాలయ్య గుప్త హాజరయ్యారు.సమావేశంలో తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర నూతన పంచాంగాన్ని జిల్లా మహాసభ తరుపున ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ప్రముఖ నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ నుంచి నిరుపేదలకు ప్రభుత్వం తరుపున రావలసిన అన్ని సదుపాయాలు సక్రమంగా అందేలా కృషి చేస్తూ వారి అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వేశ్యుల సత్తా చాటే విధంగా రాజకీయంగా ఎదడానికి ప్రోత్సహిస్తూ వారు ఏ పార్టీలో ఉన్నా గెలుపు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేస్తూ సహాయసహకారాలు అందించుకోవాలని ఆకాంక్షిచారు.అలాగే భవిష్యత్తులో మరిన్నో కార్యక్రమాలను నిర్వహించి సమాజంలోని అన్ని వర్గాల వారికి ఆదర్శంగా ఉండాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లి శ్రీనివాస్ గుప్త,ప్రధాన కార్యదర్శి బచ్చు నాగేష్ కుమార్ గుప్త,కోశాధికారి బల్లి శ్రీధర్,మెంబర్ షిప్ కమిటీ చైర్మెన్ పెరుమాళ్ళ అనిల్ కుమార్ గుప్త,జిల్లా కార్యవర్గ సభ్యులు,మహిళా విభాగం,యువజన విభాగం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు

## : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 23 : భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశము చౌటుప్పల మండలం ఎల్లగిరి గ్రామంలో రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయమైనది.ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగిడి మనోహర్ రెడ్డి రానున్న రోజుల్లో మునుగోడులో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి కార్యకర్తలు గెలవడం ఖాయం అని అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరించడానికి 25 మార్చి నుండి గ్రామ గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇవ్వకపోగా ఇంకా కుంటి సాకులు చెబుతూ ఈరోజు రేపు అనే విధంగా మభ్యపెడుతూ పూట గడుపుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు. 6 గ్యారంటీల్లో ఆసరా పింఛన్లు 4000 ఇస్తారని చెప్పి 2500 ఇస్తున్నటువంటి వైనం అదేవిధంగా మహిళాలకు మహాలక్ష్మి పథకం 2500 రూ చదువుకునే బాల బాలికలకు స్కూటీలు ఇస్తా అన్న విషయం నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ,రైతు భరోసా ఇలాంటివి ఎన్నో పథకాలను ఇస్తా అని చెప్పి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తర్వాత మాట మార్చి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కుంటి సాకులు చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతు ప్రజలకు న్యాయం జరిగే విధంగా బిజెపి కార్యకర్తలు ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా ఆందోల్ మైసమ్మ జలసాధన సమితికి ఈ సమావేశంలో రైతులకు నీరు అందించే విషయంలో మైసమ్మ కత్వ నుండి ఏడు రోజులు 2013 నాడే పాదయాత్ర చేయడం జరిగింది ప్రభుత్వం మారి ఆ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడం జరిగింది. ఈ యొక్క జలసాధన సమితి కి పార్టీలకతీతంగా పని చేయడానికి భారతీయ జనతా పార్టీ ఎప్పుడైనా సిద్ధమని తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ చట్టం ద్వారా ఆదాయంతో పాటుగా సమయం కూడా కలిసి రావడం అదేవిధంగా ఎలక్షన్స్ కి అయ్యే ఖర్చును కూడా తగ్గించుకోవడం జరుగుతుంది. అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని అదేవిధంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత దినోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్,కదారి కల్పన, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పాలకూరల జంగయ్య గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్,కట్ట కృష్ణ,బత్తుల జంగయ్య గౌడ్,చినుకుని మల్లేష్,కంది లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, శాగా చంద్రశేఖర్ రెడ్డి,కాయతి రమేష్ గౌడ్,దుర్గా కృష్ణ,బాతరాజు సత్యం,దిండు భాస్కర్, పబ్బు వంశీ,అల్మాస్పేట గౌతమ్,బాలగోని గోవర్ధన్,నామ నరేష్,నూనె మాధవి,రేవల్లి స్వప్న,పొట్టబతిని బాలరత్నం,ఆధార సత్తయ్య,కొయ్యడి స్వామి,చిలువేరు రమా శంకర్,మునుకుంట్ల వెంకటేశం,శ్రీనివాస్ చారి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం రవీందర్, ఐలయ్య యాదవ్, సత్యనారాయణ, లగోని పాండు, శరత్, కొలను జనార్దన్ రెడ్డి, పెద్దిరెడ్డి అంజిరెడ్డి,ఇస్తారు, ఇమ్మడిశ్వర్,,ట్రూకాలర్ రఘురాం, ఇసుక సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి

**సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లకు అదనంగా కేటాయించాలి**

**జర్నలిస్టులు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి**

**టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య**



మిర్యాలగూడ, మార్చ్ 23:-( వార్త మిర్రర్) ఉద్యోగులకు మాదిరిగా జర్నలిస్టులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల, విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో నిజాలను నిర్భయంగా వెలికి తీస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు దాడులు అధికమయ్యాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదేనన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ల గడువు తీరిపోయినప్పటికీ ఇప్పటికే మూడు పర్యాయాలు వాయిదా వేస్తూ గడువు పెంచడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వెంటనే అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఢిల్లీ మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పదివేల కు తగ్గకుండా జర్నలిస్టుల చివరి మజిలీ సాఫీగా సాగేందుకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మహిళా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం మీడియా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి రాత్రివేళ ఇంటికి క్షేమంగా చేరుకునేందుకు ప్రైవేట్ రవాణా సౌకర్యం కల్పించా లన్నారు. గత ప్రభుత్వం ప్రెస్ అకాడమీకి 100 కోట్లు కేటాయిస్తానని చెప్పినప్పటికీ అందులో సగం కూడా కేటాయించలేదని, ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లు జమ చేయాల న్నారు. జర్నలిస్టులకు సాంకేతిక శిక్షణా తరగతులు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులు కూడా పత్రికా విలువలను పెంచేందుకు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుండ మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మనోజ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెపురి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు అయూబ్, గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదుద్దీన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, కందుల రాంప్రసాద్, పాలకూరి నాగరాజు, నాగేందర్, ఉప్పతల మహేష్, సురేష్ పాల్గొన్నారు.

### స్వాతంత్ర సమరయోధులు షాహిద్ భగత్ సింగ్, రాజగురు,సుక్ దేవ్‌ల ఆశయాలను కొనసాగించాలని

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 23 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు ప్రారంభిస్తూ మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరి తాళ్లను ఏగతాళి చేసిన మహనీయులని అన్నారు. దేశభక్తి చిన్న వయసు నుండి పుణికపుచ్చుకొని పరాయి పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించిన భగత్ సింగ్ అని కొనియాడారు ప్రాణ త్యాగాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్రంలో నేటికి కూడా అందరికీ ఉచిత విద్య వైద్యం అందించకపోవడం పాలకుల పరిపాలన కారణమని అన్నారు. సేవా రంగమైన రాజకీయాలను కూడా వ్యాపార రంగంగా మార్చి ప్రజలను మభ్యపెట్టి గద్దనెక్కుతున్నారని అన్నారు.ధర పెరుగుదల,నిరుద్యోగం అవినీతి పెరుగుదల సమాజం ఎటువైపు వెళుతుందని అన్నారు విద్యార్థి యువత మహనీయుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని, రాజ్యాంగ ఫలాలను అందరికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నారు ప్రభుత్వాల మార్పు కాదు ప్రజల జీవన విధానం మారాలని అన్నారు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పోరాటాలకే పరిమితం కాకుండా రక్తదాన శిబిరాలతో సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉంటుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయమోహన్, సీఐ యాదగిరి గౌడ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,ప్రజాసంఘాల నాయకులు గంగాదేవి సైదులు,రాగిరి కిష్టయ్య,గోశిక కరుణాకర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం డివైఎఫ్ఐ మండల




అధ్యక్ష కార్యదర్శులు బోదాసు నరేష్ గుద్దేటి సుజిత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు గండని లక్ష్మీపతి, పల్లె శివకుమార్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్,సామిడి నాగరాజు రెడ్డి, మానే కుమారస్వామి, బోయ పృధ్వి,వనం విజయ్ కుమార్, జంగిలి మహేష్,బోయ నగేష్, జంగిలి సాయి,సుక్క శ్రీకాంత్,దోనూరి శ్రావణ్, సంతోష్, పాలమాకుల రాకేష్, చింతకింది సుందర్ తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల స్ఫూర్తిని కొనసాగిద్దాం: పిడిఎస్ యూ గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 23 ...ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో పిడిఎస్ యూ గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో పి డి ఎస్ యు హైదరాబాద్ అధ్యక్షులైన మంద నవీన్ (ఉస్మానియా యూనివర్సిటీ) అధ్యక్షతన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యులుగా పీడీఎస్ యూ జాతీయ నాయకులు కా.. పి మహేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా.. పొడపంగి నాగరాజు,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ లు పాల్గొని నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్రనికి ఉతం ఇచ్చినటువంటి వీరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు,నూనూగు మీసాల యవ్వనంలో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ,సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన గొప్ప చరిత్ర కలిగినవారు, వీరి ప్రాణత్యాగం వలనే బ్రిటిష్ పాలన పునాదులు కూల్చుబడ్డవన్నారు. జలియన్వాలాబాగ్ దుర్ఘటన చూసి నివ్వరపోయి అక్కడ బ్రిటిష్ పాలకులచే చంపబడ్డ ప్రజల నెత్తుటితో తడిసిన నెలను ముద్దాడుతూ వారి స్ఫూర్తిని నిరంతరం ఎత్తిపడుతూ,నిత్యం బ్రిటిష్ పాలనపైకి పోరాట మార్గాన్ని వేస్తూ భారత దేశ ప్రజలు బ్రిటిష్ పాలనను సహించలేకపోతున్నా విధానన్ని చూసి చలించిపోయి సాక్ష్యాత్తు పార్లమెంటులోనే పొగ బాంబులు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ తన ధిక్కార స్వరాన్ని వినిపించిన ధైర్యశీలి భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లాన్నారు, బ్రిటిష్ ప్రభుత్వం వీరికి ఉరికంబాన్ని విధించిన సందర్భంలో ఉరికంబన్ని సైతం లెక్కచేయకుండా ఆజాది ఆజాది అంటూ దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తునప్రాయంగా ఇచ్చినటువంటి నిజమైన స్వాతంత్ర సమరయోధులని కొనియాడారు. నేటితరం భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క జీవిత చరిత్రను చదవి,అర్థం చేసుకొని వారి పోరాట స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని,ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న




నూతన జాతీయ విద్యా విధానం 2020 ని వెనక్కి తీసుకునేంతవరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ,%ఖ+జ% - 2025 నూతన నిబంధనల ముసాయిదానను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాల ఆవరణ ఉస్మానియా యూనివర్సిటీ లో ఎలాంటి ధర్నాలు,రాస్తారోకోలు,నినాదాలు ఇవ్వకూడదని యునివర్సిటీ వీ.సి గారితో ఒక సర్క్యులర్ ను జారీ చేయించిన విధానాన్ని తప్పుబడుతూ తక్షణమే ఈ సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏదైతే భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు కోరుకున్న సమసమాజ స్థాపన కోసం విద్యార్థులందరూ పాటుపడాలన్నారు.. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్,గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు గౌతమ్,సహాయ కార్యదర్శులు తీగల శ్యామ్,అసిఫ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మౌనిక,రహీం, షబానా, సాయి, కిషోర్, రాజేష్,కిరణ్,సోమేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

రూ. 16436,69,65,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని కోరనున్నారు. అలాగే సాంఘీక సంక్షేమం కింద రూ. 35694,29,95,000 సొమ్ము, గిరిజన సంక్షేమం కింద రూ. 15177,96,06,000 సొమ్ము, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కింద రూ.3590,77,83,000 సొమ్ము మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. ఐటి,పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమలు, వాణిజ్యం కింద రూ.2477,19,60,000 సొమ్ము, సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ల కింద రూ.774,15,69,000 సొమ్ము మంజూరు చేయాలని మంత్రి ప్రతిపాదిస్తారు. అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ కింద రూ. 10333,12,96,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అలాగే గ్రామీణాభివృద్ధి కింద రూ. 13741,43,000, మహిళా శిశు, వికలాంగుల సంక్షేమం కింద రూ. 2792,07,09,000 సొమ్ము ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెనుకబడిన తరగతుల సంక్షేమం కింద రూ. 11405,31,12,000 మించిన సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అనంతరం 2025 తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) బిల్లును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిస్తారు. అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో పాటు) మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క దనసరి తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లును పరిశీలనలోకి తీసుకుని ఆమోదించాలని ప్రతిపాదిస్తారు.

# జస్టిస్ వర్మపై దర్యాప్తు... కీలక దశకు

చేరినట్లు తెలిసింది. ఈ దశలో లభించే సాక్ష్యాధారాలే జస్టిస్ వర్మ భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి. త్రిసభ్య కమిటీలో పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షీల్ నాగు, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ జీఎస్ సంధావాలియా, కర్నాటక హైకోర్టు సీజే జస్టిస్ అనూ శివరామన్ ఉన్న విషయం తెలిసిందే. కమిటీ దర్యాప్తును సీజేఐ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. తొలి దశ దర్యాప్తులో ఫిర్యాదు ఆధారంగా కొందరు సాక్షులను మాత్రమే ప్రశ్నించారు. అందులో తేలిన అంశాల ఆధారంగా రెండో దశలో మరింత లోతుగా విచారిస్తున్నారు. విచారణ పూర్తవగానే సీజేఐకి కమిటీ నివేదిక సమర్పించనుంది. ఇందుకు గడువేమీ నిర్దేశించలేదు. జస్టిస్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిందన్న వార్తలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడం తెలిసిందే. కాలిపోయినట్లు చెబుతున్న నోట్ల కట్టల వీడియోలు, ఫొటోలను ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉపాధ్యాయకు పోలీసు కమిషనర్ అందజేశారు. వాటిని ఆయన సుప్రీంకోర్టుకు సమర్పించారు. ఇందుకు సంబంధించి శనివారం రాత్రి సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన వీడియోలు, ఫొటోలు సంచలనం సృష్టించాయి. సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ నెల 14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం సందర్భంగా తమ సిబ్బందికి అక్కడ నోట్ల కట్టలేవీ దొరకలేదని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్ అతుల్ గార్గ్ తొలుత ప్రకటించారు. తానలా అనలేదంటూ మర్నాడే వివరణ ఇచ్చారు. నోట్ల కట్టల విషయం నిజమేనని తేలితే జస్టిస్ వర్మను పదవి నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి సీజేఐ సిఫార్సు చేయవచ్చు. అనంతరం పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ఆమోదించడం ద్వారా హైకోర్టు న్యాయమూర్తి పదవి నుంచి ఆయనను శాశ్వతంగా తొలగించవచ్చు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో దొరికిన నగదుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు, కీలక డాక్యుమెంట్లను సుప్రీంకోర్టు ప్రజా బాహుళ్యంలోకి తీసుకురావడం గొప్ప విషయమని న్యాయ నిపుణులు అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాపై ప్రశంసల వర్షం కురిపించారు. “ఇది చాలా అరుదైన ఘటన. ఇలాంటి ఉదంతాల్లో వివరాలను సాధారణంగా గోప్యంగా ఉంచుతుంటారు. కానీ వాటిని వెబ్‌సైట్‌లో అందరికీ అందుబాటులో తేవడం ద్వారా గొప్ప సంస్కరణకు సీజేఐ శ్రీకారం చుట్టారు. ఆయనకు మా సెల్యూట్” అని సీనియర్ అడ్వొకేట్లు సంజయ్ హెగ్డే, ఇందిరా జైసింగ్, ఆదిష్ సి.అగర్వాల్ తదితరులు అభినందించారు. జస్టిస్ వర్మపై అంతర్గత విచారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటును కూడా ప్రశంసించారు. జస్టిస్ వర్మ ఇంట్లో దొరికిన డబ్బు కట్టల వీడియోను చూసి ఆందోళన చెందానని ఆదిష్ చెప్పారు. పెద్ద మొత్తంలో నగదు కాలిపోయిన స్థితిలో దొరకడం పట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ఈ విషయంలో నిజానిజాలు నిగ్గుతేలాలని సీనియర్ న్యాయవాది మార్కండేయ ఖట్జూ అన్నారు.



# పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా తెలంగాణ

మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పాలసీ 2024ను తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం నాలుగు వేల కోట్ల రూపాయలు (4,000 కోట్లు) ఖర్చు చేసి, 25,000 కు పైచిలుకు కొత్త ఎంఎస్ఎంఈపరిశ్రమలను స్థాపించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పాలసీతో స్వయం సహాయక బృందాలు, ఎంఎస్ఎంఈ లుగా మారేందుకు అన్ని దశల్లో సహాయం అందించనున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐ.టి ఆధారిత సేవలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సేవా రంగం అభివృద్ధికి దోహదపడే సానుకూల ప్రభుత్వ కీలక నిర్ణయాల ఫలితం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి రంగం గత సంవత్సరంగా ఎంతో అభివృద్ధి చెందింది. కృత్రిమ మేథ, బ్లాక్ చైన్ వంటి కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునిక ప్రక్రియల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. యుఎస్ఏ, యుకె, నెదర్లాండ్స్, మలేషియాతో పాటు దాదాపు 100 దేశాల కంపెనీ యజమానులు, ఏఐ నిపుణులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో సహా 10,000 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరయ్యారు. ఫ్యూచర్ సిటీలో అంతర్భాగంగా 200 ఎకరాల్లో ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నారు. ఈ ఏఐ సిటీ ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజ కంపెనీలకు కేంద్రంగా మారనుంది. గూగుల్ కంపెనీ ఇక్కడ ఏఐ ఆధారిత యాక్సిలరేటర్ సెంటర్ ను నెలకొల్పేందుకు సిద్ధంగా ఉంది. పారిశ్రామిక ప్రోత్సాహకాలు : నూతన పారిశ్రామిక పార్కుల్లో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామికవేత్తలకు, 15 శాతం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేటాయించాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 50 లక్షల రూపాయల పరిమితికి లోబడి50 శాతం వరకు భూమి ధరలో రాయితీని ఇస్తుంది. అదనంగా ప్రైవేట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల అభివృద్ధిని ప్రోత్సహించడానికిప్రభుత్వం స్టాంప్ డ్యూటీ తగ్గింపులు, విద్యుత్ వినియోగ చార్జీలు, భూమి ధర రాయితీలను అందించనున్నారు. ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి, పాలసీలో మూలధన పెట్టుబడి రాయితీ పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. అలాగే రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఔషధాల తయారీ కంపెనీలకు, బయోటెక్ , లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పడనుంది. యాంటీ బయాటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యత ఉంటుంది.

# డీలిమిటేషన్‌కు బీఆర్ఎస్ వ్యతిరేకం

తెలంగాణ దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నదని, దేశ జనాభాలో తెలంగాణ 2శాతం ఉంటే జీడీపీకి 5శాతం సమకూర్చడం గర్వకారణమని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన చేపడితే తెలంగాణతో దక్షిణాది రాష్ట్రాల గొంతుకలు పార్లమెంట్‌లో వినిపించకుండా పోయే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌తో ఎలాంటి అన్యాయం జరగదని ఇక్కడి బీజేపీ నాయకులు చెప్పడం విడ్డూరమని చెప్పారు. అదే నిజమైతే మాటలు కట్టిపెట్టి చట్టంలో పెట్టాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌తో మాట్లాడిన తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని కేటీఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ బీదర్‌లో నకిలీ నోట్లు ముద్రించి గత అసెంబ్లీ ఎన్నికల్లో పంచిపెట్టిందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపణలను కేటీఆర్ కొట్టిపారేశారు. మంత్రి పదవిలో ఉన్న ఆయనకు కరీంనగర్‌కు ఓ బడి కూడా తేవడం చేతగావడం లేదని కడిగిపారేశారు. ఆదివారం కేటీఆర్ కరీంనగర్‌లో ఓ మీడియా చానల్‌తో మాట్లాడారు. ‘సంజయ్ ఈ సన్నాసి మాటలెందుకు? పనికిమాలిన డైలాగులెందుకు?’ అని నిలదీశారు. అప్పుడు కేంద్రంలో, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని, సంజయ్‌కు దమ్ముంటే ఆధారాలు బయటపెట్టి విచారణ కోరాలని డిమాండ్ చేశారు.

# అతివేగంతో కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

కుటుంబాన్ని మొత్తం ఒకేసారి కబలించింది. బంధువుల ఇంట్లో పండుగకు వెళ్లి తిరుగు ప్రయాణమైన ఓ కుటుంబం ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణంపాలైంది. తీవ్ర గాయాలపాలైన ఓ బాలుడు అనాథగా మిగిలాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బీబీగూడెం గ్రామ శివారులో సూర్యాపేట-ఖమ్మం రహదారిపై ఆదివారం జరిగింది.

**నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్‌తో..**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం కంటయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ (34) హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి భార్య రేణుక (29), కుమార్తె రిషిత (7), కుమారుడు రిషిక్రిష్ణ ఉన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం కోటపహాడ్ గ్రామంలో రేణుక మేనమామ కోతి జనార్ధన్ ఇంట్లో ఉప్పలమ్మ పండుగ కోసం రవీందర్ కుటుంబంతో కలిసి కారులో హైదరాబాద్ నుంచి కోటపహాడ్‌కు వచ్చాడు. పండుగ ముగిసిన అనంతరం ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో పాటు అతడి బావమరిది గంధం మధు, అతడి కుమార్తె సాన్విక, కుమారులు గగన్ చందర్, మల్లికార్జున్, అర్వపల్లి మండలం పర్సాయిపల్లి గ్రామానికి చెందిన రవీందర్ బంధువు కడారి పుష్ప, ఆమె కుమారులు హర్షిత్, జాగ్విన్ కలిసి కారులో హైదరాబాద్‌కు బయల్దేరారు. కారు బీబీగూడెం గ్రామ శివారులోకి రాగానే సూర్యాపేట నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవింగ్ చేస్తున్న రవీందర్, అతడి భార్య రేణుక, కుమార్తె రిషిత అక్కడికక్కడే మృతిచెందారు. రవీందర్ కుమారుడు రిషిక్రిష్ణతోపాటు మరో ఇద్దరు చిన్నారులు హర్షిత్, గగన్ చందర్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. రవీందర్, రేణుక తలలు ఛిద్రం కావడంతో పోస్టుమార్టం సోమవారం చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**ఒక్కపూట ఉండమన్నా ఉండలే..**

ఒక్కపూట ఉండి వెళ్లమని చెప్పినా వినకుండా హైదరాబాద్‌కు బయల్దేరిన అరగంటలోపే తమవారి మరణవార్త తెలియడంతో మృతుల బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఒక్కపూట గ్రామంలో ఆగినా ఈ ఘోర ప్రమాదం తప్పేదని వాపోయారు.

# చుక్కలి రమేష్ సగర కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ సగర సంఘం

## కాంట్రాక్టర్ నుంచి 9 లక్షల ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం గాజులపేట గ్రామానికి చెందిన చుక్కలి రమేష్ సగర తండ్రి చుక్కలి చెన్నయ్య శుక్రవారం పాలమూరు యూనివర్శిటీలో నడుస్తున్న భవన నిర్మాణంలో సెంట్రింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడి మరణించాడు. సమాచారం తెలుసుకున్న మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పాలకొండ ప్రణీల్ చందర్ సగర, గాజులపేట తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ సగర లు జిల్లా సగర సంగం రాష్ట్ర నాయకులతో కలిసి వెళ్లి సంఘటన స్థలంలోని చుక్కలి రమేష్ సగర శవంతో నిరసన ప్రారంభించారు. కాంట్రాక్టర్ ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేయించడంతోని రమేష్ మరణించాడని నిరసన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో శనివారం ఉదయం జిల్లా నాయకులతో పాటు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర , జిల్లా అధ్యక్షులు పాలకొండ ప్రణీల్ చందర్ సగర,గాజులపేట మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ సగర ఆధ్వర్యంలో సగర బంధువులు పెద్ద సంఖ్యలో శనివారం మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఆందోళన చేపట్టారు. కాంట్రాక్టర్ తో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిపిన చర్చల ఫలితంగా చుక్కలి రమేష్ కుటుంబానికి 9 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడ్డన్న సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు దామని ప్రేమ్ సగర, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రవీందర్ సగర,రాష్ట్ర యువత ప్రచార కార్యదర్శి సత్యం సగర,రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు పల్లే చంద్రమోహన్ సగర, తదితరులు పాల్గొన్నారు భవిష్యత్తులో ఎవరికి ఆపద వచ్చిన ఇదేవిధంగా మన చైతన్యాన్ని ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాజ్ పూర్ లో రంజాన్ తోఫా

## మైనార్టీ కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందజేసిన- సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ( ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జడ్పిటిసిలు సుబ్బూరి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు ఏ.వి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్ తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్ , అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్, కుతాటి సురేష్, వల్లపు విజయ్ కుమార్, పల్లెపాటి రవికుమార్, రాంపల్లి బాప్క అశోక్ యాదవ్ మరియు మాజీ వార్డు సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరీ సోదరిమణులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ పేదల కు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

## ముఖ్యమంత్రికి లేఖ పై సంతకాల సేకరణ

## మార్చి 24 న ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)

పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు కోసం 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని 11,44 వ వార్డు ఇందిరమ్మ కాలనీ, ఆనంద్ నగర్ లలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి లేఖపై పట్టణ పేదలతో సంతకాల సేకరణ, మార్చి 24 ఆర్ డి ఓ ఆఫీస్ ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని గ్రూప్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి 20 రోజులు పనికి వెళ్లిన భూమిలేని పేద వారికి సంవత్సరానికి 12,000 వేయడం జరుగుతుందని అన్నారు. 2013 కు పూర్వం నల్గొండ పట్టణంలో ఏడు గ్రామపంచాయతీలు విలీనం చేశారని దాని ద్వారా ఉపాధి హామీ పని కోల్పోవడం జరిగిందని మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పొందలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టణాల్లో విలీనం చేసిన గ్రామాలు మరియు వ్యవసాయ ఆధారిత శివారు ప్రాంతాల లో నివాసం ఉంటున్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడానికి 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 16వ తేదీ నుండి సంతకాల సేకరణ 24న ఆర్డీవో కార్యాలయం ముందు జరుగు మహాధర్నా లో పట్టణ పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, మన్యంచల్క శాఖ కార్యదర్శి సీత వెంకటయ్య, పట్టణ పేదల సంఘం నాయకులు ఫాతిమా, కృష్ణ, సైదమ్మ, సుల్తాన్ , సరస్వతి, పుష్పలత పాల్గొన్నారు.

# వనస్థలిపురం ఎఫ్ సి ఐ కాలనీ మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహాబిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి



ఎల్బీనగర్, 23 మార్చి: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్ సీఐ కాలనీ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహబిటేషన్ మెడికల్ కేంద్రాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డిలు ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో ఈ సెంటర్ ను ప్రారంభించిన నిర్వాహకులు డా. జీవికేఆర్ గౌడ్, డా. ఎమ్ రాజేందర్ రెడ్డి, డా. బి విజయ్ కుమార్, డా. కే.కిషోర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. పేద వారికి మానవతా దృక్పథంతో సేవలందించాలని కోరారు. రిహబిలిటేషన్ సెంటర్ ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆరోగ్యాన్ని రక్షించే విధంగా వారికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు వనిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామారావు, బుడ్డా సత్యనారాయణ, ఆయుష్మాన్ బిల్డింగ్ యజమానులు వెంకటేశ్వరరావు, కావూరి శ్రీనివాసరావు, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట్ల నరసింహ యాదవ్, ఎఫ్సిఐ కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, కోశాధికారి రాజు యాదవ్, బండి దీక్షిత్, పలు పార్టీలకు చెందిన నేతలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని ఎస్.సి కాలని లో ఎండకాలానికి ముందే నీటి కొరత ఏర్పాడింది. కాలనీ కి సంబందించిన బోరు మోటర్ గత 25 రోజుల కాలిపోయిందని, దానివలన కాలనీలోని 20 కుటుంబాలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులకి గురియవుతున్నామని, పలు మార్లు గ్రామ అధికారులకు విషయం తెలిపినా పట్టించుకోవట్లేదని కాలని వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చోరవ తీసుకోని వీలైనంత త్వరగా తమ సమస్యను పరిష్కరించి నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# అమ్మ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ ఆవరణలో రావి చెట్టు మొక్కను నాటడం జరిగింది. తదనంతరం వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రయాణించే ప్రజలకు, వృద్ధులకు దాహార్తి తీర్చడానికి జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద మరియు కచేరి వద్ద జెండా వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లిపూర్ గ్రామ ప్రజలు పాల్గొని అమ్మ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ ల జోలికి వెళ్ళకండి - మీ కుటుంబాన్ని రోడ్డున పడేయకండి

## స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ రసవత్తరంగా సాగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లను చూసి ఎంజాయ్ చేయండి. కానీ బెట్టింగ్ ల జోలికి వెళ్ళకండి. ఈజీగా డబ్బులు సంపాదించుకునేందుకు కొందరు బెట్టింగ్లకు ముగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల సమయంలో విపరీతంగా డబ్బులు చేతులు మారుతుంటాయి. ఎవరో ఒకరు బెట్టింగ్ లతో డబ్బులు గెలుచుకున్నారని వెర్రితనంతో మీరు ఆ వలలో చిక్కుకోకండి ఈ మహమ్మారి వలలో పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఎంతోమంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారు. క్రికెట్ ని ఎంజాయ్ చేయాలి కానీ బెట్టింగ్ జోలికి వెళ్లకూడదని తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



# మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నివాసంలో వారిని రాష్ట్ర పార్టీ నాయకులు దోనూరి వీరారెడ్డి తో రఘునందన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో ఫైర్ బ్రాండ్ గా ఎలాంటి ఆవేశానికి పోకుండా ఎదుటివారికి ముప్పు తిప్పలు పెట్టడంలో రఘునందన్ రావు సిద్ధహస్తులని స్వతహాగా లాయర్ అయినా రఘునందన్ రావు రాజకీయాల్లోనూ తనదైన శైలి లో అభ్యర్థులను కట్టడి చేస్తారని అన్నారు. రఘునందన్ రావు తో భారతీయ జనతా పార్టీకి ఊపు వచ్చిందని





## ఆయుష్మాన్ రిహబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు...

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)....

వనస్థలిపురం ఎఫ్.సీ.ఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహబిలిటేషన్ కేంద్రాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో ఈ సెంటర్ ను ప్రారంభించిన నిర్వాహకులు డా. జీవికేఆర్ గౌడ్, డా. ఎమ్ రాజేందర్ రెడ్డి, డా. బి విజయ్ కుమార్, డా. కే కిషోర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. పేదవారికి మానవతా దృక్పథంతో సేవలందించాలని వారు కోరారు. రిహబిలిటేషన్ సెంటర్ ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆరోగ్యాన్ని రక్షించే విధంగా వారికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, సామ రంగారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బండి దీక్షిత్, పలు పార్టీలకు చెందిన నేతలు, నాయకులూ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటిలో కలపాలని మంత్రి శ్రీధర్ బాబుకు అఖిలపక్షం వినతి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 23 ... మహేశ్వరం మండలం మొత్తాన్ని ఫ్యూచర్ సిటిలో కలపాలని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి అఖిల పక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్ లో భేటీ అయ్యారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటిలో కలిపేందుకు ప్రయత్నిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కేఎల్ఆర్ గతం నుంచి కందుకూరు, మహేశ్వరం మండలాలను కలపాలని కోరినట్లు శ్రీధర్ బాబు గుర్తు చేశారు.ప్రజల ఆకాంక్ష, అఖిల పక్ష నాయకుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని మహేశ్వరం మండలం మొత్తాన్ని ఫోర్త్ సిటీలో కలిపి ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



## 1వ డివిజన్ లో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 23 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ నవయుగ కాలనీలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రజల భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం చేపట్టిన గొప్ప కార్యక్రమం అని కమ్యూనిటీలో విశ్వాసాన్ని పెంచుతాయి. సీసీ కెమెరాలు దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అన్నారు ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలు అభివృద్ధి కొరకై ప్రభుత్వాన్ని ఎదిరించి అయినా సరే నిధులు తీసుకొస్తా అని నా మద్దతు కొనసాగుతుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజల భద్రతను మరింత మెరుగుపరిచే ప్రయత్నాలు అభినందనీయమైనవి. కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, స్వర్ణ గంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండల ఆర్.యం. పి, పి.యం.పి నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో ఆదివారం రోజున శ్రీ పద్మశాలి సేవా సంఘ భవణ ఆవరణలో, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయికల్ మండల ఆర్.యం.పి %డ% పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరుపగా అధ్యక్షులు గా చెలిమల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి. సామీర్, గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాయికల్ మండలం లో ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడికి వైద్య పరంగా ఏ ఆపతి వచ్చిన అందుబాటులో వుంటూ సేవా చేస్తాను, మండల సభ్యులు మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అందరికి ధన్యవాదములు తెలుపుచున్నాను, జోనల్ కమిటీ,జిల్లా కమిటీ, డివిజన్ కమిటీ వారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి కి, వారికి పూల దండలు వేసి, శాలువాలు సత్కరించారు, పాల్గొన్న వారిలో జోనల్ అధికార ప్రతినిధి కుసుమ శంకర్,జోనల్ ఉపాధ్యక్షులు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడాల రవీందర్, జగిత్యాల జిల్లా కోశాధికారి కంది చంద్రశేఖర్ రావు, గౌరవ అధ్యక్షులు గాజంగి రాజమల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల నాగరాజు, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు కట్క%శీ% శ్రీనివాస్, మండల ఆర్. యం. పి, పి. యం. పి సభ్యులు పాల్గొన్నారు.



## నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కు సన్మానం.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 23

శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డిని,ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు ని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఉడత రామలింగం,బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రొండి నరసింహ,భాస్కర్,చివర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 23 ...

రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమించబడిన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ని ఆదివారం వారి నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, , బడంగ్ పేట్ మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, రేసు నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు పోరాటాల్లోకి రావాలి

### భారత దేశం గొప్ప మేధావిని కోల్పోయింది

### ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్



కొండ మల్లేపల్లి మార్చి 23 వార్త మిర్రర్ :భారత స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు,భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహ మేధావులను దేశం కోల్పోయిందని ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం నాడు కొండమల్లేపల్లి పట్టణంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి భగత్ సింగ్ 94వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూవిద్యార్థులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన ప్రభుత్వాలు వాటి బాధ్యతనుండి తప్పుకొని మోసం చేస్తున్నాయని అన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిపోయిందని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారనివారు అన్నారు. విద్యార్థి సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మరింత పోరాటాలు చేయాలని భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవు లాంటి విప్లవ వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకొని ముందుకు సాగాలని వారు కోరారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత దేశ ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారతదేశంలోని విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం(%చీజుూ% - 2020) అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి లోకం యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతికి విద్యార్థినిలు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల గర్ల్స్ కన్వీనర్ పూజ,రామావత్ నందిని,మంజుల,హారిక,రూప శ్రీజ పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 23ఆదివారం రోజున రాయికల్, మెట్ పెల్లి, జగిత్యాల పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.రాయికల్, మెట్ పెల్లి మరియు జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెట్ పల్లి మరియు జగిత్యాల పట్టణంలో అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం. గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలి, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుడికి మరియు ఇంటి పన్ను బకాయిదారునికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం %-% 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను మరియు ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100% పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సమావేశంలో పాల్గొన్న జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్





దేవరకొండ మార్చి 23 వార్త మిర్రర్ :జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లేందుకు ప్రతి గ్రామంలో పాదయాత్ర చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్?కుమార్ ?గౌడ్ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో డిసిసి అధ్యక్షురాలు, టిజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జై భీమ్ జై బాపూ జై సంవిధాన్ సమావేశంలోభారత్ జోడోయాత్రి టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమావేశంలో భాగంగా పెద్దలందరూ మాట్లాడిన అనంతరం జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్? మాట్లాడుతూ ..ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు.జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు . రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జహీరాబాద్, నారాయణ్ ఖేడ్,మాజీ మంత్రి చంద్రశేఖర్ పీసీసీ జనరల్ సెక్రటరీ, ఆంజనేయులు స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ స్టేట్ ఫిషర్మేన్ చైర్మన్ మెట్టు సాయి ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.

# కాచారం గ్రామంలో పిడుగు పాటుకు 2 పాడి ఆవులు మృతి

### మృతి చెందిన ఆవులను చూసి బోరున విలపిస్తున్న నిరుపేద రైతు నాగయ్య



దేవరకొండ, మార్చి 23 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని కాచారం గ్రామపంచాయతీ లో నిరుపేద రైతు అబ్బనోని నాగయ్య కు చెందిన రెండు పాడి ఆవులు పిడుగుపాటుకు మృతి చెందాయి. శనివారం సాయంత్రం 8 గంటల సమయంలో అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు, ఉరుము మెరుపులతో కూడిన స్వల్ప వర్షంతో పాటు పిడుగు పడింది. చెట్టుకు కట్టేసి ఉన్న రెండు ఆవులు పిడుగుపాటుకు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. రెండు పశువులు (ఆవులు) పిడుగుపాటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆవుల విలువ దాదాపుగా 1 లక్ష 20 వేల రూపాయలు ఉంటుందని, రైతు అబ్బనోని నాగయ్య కు ఆవులే జీవనాధారం అని గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని గ్రామస్తులు, పరిసర భూముల రైతులు భారీ ఎత్తున సందర్శించి నిరుపేద రైతు అబ్బనోని నాగయ్యను ఓదార్చారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే ప్రమాదాలను ప్రభుత్వం గుర్తించి ఇలాంటి పేద రైతులకు వెంటనే ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించవలసిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉందని గ్రామస్తులు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. బాధితుడు నాగయ్య, అతని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ అప్పుచేసి ఆవులను కొంటె చివరికి దుఃఖమే మిగిలిందని, తమ జీవనాధారం లేక జీవించే పరిస్థితిని కోల్పోవడం బాధగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు.

## మున్సిపాలిటీలకు పన్ను చెల్లించడం కీలకమైన ఆదాయ వనరు

### ఆస్తి పన్ను చెల్లించడం పైనే పట్టణాభివృద్ధి

### సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్



మిర్యాలగూడ, మార్చి 23:-( వార్త మిర్రర్) మునిసిపాలిటీకి ఆస్తిపన్ను కీలకమైన ఆదాయ వనరు, రోడ్డు నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా, ప్రజా భద్రత వంటి ముఖ్యమైన సేవలకు నిధులు సమకూరుస్తుందని మిర్యాలగూడ పట్టణం అభివృద్ధికి తోడ్పడుతుందని, పన్నుల వసూలు వేగవంతం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆదివారం రాత్రి స్థానిక మున్సిపాలిటీ మీటింగ్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెల్లింపులో జాప్యం నగర అభివృద్ధిని ప్రభావితం చేస్తుందన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ, పట్టణ పరిధిలోని ఇంకా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తి యజమానులందరు అతి త్వరితంగా ఇంటి, ఆస్తి పన్నును చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఆలస్యంగా చెల్లింపులు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు, చట్టపర చర్యలు ఆస్తి జప్తుకు దారితీయవచ్చన్నారు. ప్రజలకు తెలపాలన్నారు. చెల్లించడంలో విఫలమైతే భారీ జరిమానాలు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాలా కాలంగా చెల్లించాల్సిన పన్నులు ఉన్న ఆస్తులు జప్తును ఎదుర్కోవలసి రావచ్చుఅనేక పద్ధతుల ద్వారా చెల్లింపు వివరాల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని లేదా మీ సంబంధిత వార్డ్ ఆఫీసర్ ను సంప్రదించి పిఒఎస్ మిషన్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించుకోవచ్చని ఆయన అన్నారు. అధికారిక వెబ్సైట్ కి లాగిన్ అయి మీ ఇంటి నెంబర్ ద్వారా మీ ఆస్తి పన్ను ను చెల్లించుకోవచ్చన్నారు. మీ-సేవ కేంద్రంను సంప్రందించాలన్నారు.అనవసర ఇబ్బందులను నివారించి బకాయిలను ఇప్పుడే చెల్లించాలన్నారు. సమావేశంలో మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి. వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది ఉన్నారు.

# భగత్ సింగ్ 94వ వర్ధంతి పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలో కాగడాల ప్రదర్శన.

### భగత్ సింగ్ నేటి యువత కు ఆదర్శం కావాలి

### సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో నేటి యువత సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం నుండి పెదగడియారం వరకు కాగడాల ర్యాలీ నిర్వహించి పెదగడియారం సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నాటి తరానికే కాదు నేటి యువతకు కూడా భగత్ సింగ్ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని, ప్రాణ త్యాగం చేసిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల మరణం స్వాతంత్ర పోరాట కాంక్ష మరింత బలపడిందని అన్నారు స్వాతంత్రం కోసం పోరాడిన అత్యంత విప్లవకారులు విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్రం చిందించగలరని భావించిన వారిలో భగత్ సింగ్ ఒకరని కొనియాడారు. అస్పృశ్యతా దురాచారంపై తిరుగుబాటు కోసం యువకులతో కూడిన సామాజిక విప్లవ సంస్థను స్థాపించేందుకు భగత్ సింగ్ ప్రయత్నించారు. ఒక్క అంబేద్కర్ ను మినహాయిస్తే, భగత్ సింగ్ అర్థం చేసుకున్నట్లుగా కుల సమస్యను ఏ సంస్కర్త కూడా అర్థం చేసుకోలేదు.మన దైనందిన జీవితంలో ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాడు భగత్ సింగ్. స్వాతంత్ర్య పోరాటంలో వీర మరణం పొందిన యోధులలో ఆయన ప్రథముడు. భగత్ సింగ్ పోరాటం స్వాతంత్ర్యోద్యమ స్వరూప స్వభావాలను నిర్దేశించడమే కాకుండా లౌకిక,



జాతీయవాదాలకు నిర్దిష్టమైన నిర్వచనాలను నిర్దేశించింది. కమ్యూనిస్టులు అప్పటికి దేశంలో బలబడలేదు. కాంగ్రెస్ దాని నాయకులు రాజీ రాజకీయాలు చేస్తున్నారు. అలాంటి సమయంలో పూర్తి స్వాతంత్ర్యం కోసం ఆయన ఒక కార్యక్రమాన్ని రూపొందించారు అని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదులను దేశం నుంచి వెళ్ల గొట్టడం, బూర్జువా, భూస్వామ్య శక్తుల నుంచి దేశ ప్రజలను విముక్తం చేయడం స్వాతంత్ర్యోద్యమ లక్ష్యం అని చెప్పారు. దాని కోసం విప్లవాన్ని కోరుకున్నారు. వారి దృష్టిలో విప్లవం అంటే 'ప్రజల ద్వారా ప్రజల కోసం రాజకీయ అధికారాన్ని సాధించడమే...' ప్రజలను సంఘటిత పరచడం, సిద్ధాంతాలకు సాన పట్టడం ద్వారానే అది సాధ్యమవుతుందని భగత్ సింగ్ కు బాగా తెలుసు. 'బాంబులు, పిస్తోల్ ద్వారా విప్లవాన్ని తీసుకు రాలేమనే' విషయం కూడ తెలుసు. ఒక రకంగా చెప్పాలంటే విప్లవం, శ్రామిక రాజ్యం, సమానత్వ సిద్ధాంతాల మీద ఆధార పడిన సామ్యవాద వ్యవస్థను స్థాపించే కార్యక్రమాన్ని భారత దేశ ప్రజలకు పరిచయం చేసిన గొప్ప యువ మేధావి భగత్ సింగ్ అని కొనియాడారు. అట్లాగే మతం, మత తత్వం, దళితుల స్థితిగతుల గురించి వారి విశ్లేషణలు కూడ నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరం దళితుల దయనీయ పరిస్థితులకు హిందూ మతమే కారణం అని చెప్పారు. దయానంద్, మాలవీయ వంటి సంస్కర్తలు ఉద్యమాలు నడిపినప్పటికీ అస్పృశ్యతను దూరం చేయలేక పోవడానికి మనువాద మనస్తత్వం నుంచి వారు బయట పడక పోవడమే ప్రధాన కారణం అని అన్నారు. బ్రాహ్మణవాద ఫ్యూడల్, బూర్జువా భూస్వామ్య శక్తుల నిర్మూలనలోనే దళిత సమస్యకు పరిష్కారముందని ఆయన భావించారు. ఈ వ్యవస్థ పై తిరుగుబాటు కోసం యువకులతో కూడిన సామాజిక విప్లవ సంస్థను స్థాపించే యత్నం చేశారు. సామాజిక ఉద్యమంతో విప్లవాన్ని పుట్టించండి. రాజకీయార్థిక విప్లవం కోసం నడుం బిగించండి. దేశానికి పునాదులు, నిజమైన శక్తి మీరే' అని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఇంకో 10, 15 ఏళ్లు బతికి ఉంటే దేశ స్వరూప స్వభావాలే మారిపోయేవి. 1929 ఏప్రిల్ 8న పార్లమెంటు హాల్లో తమ స్వాతంత్య కాంక్షలు తెలియడానికి బాంబు వేశామే తప్ప ఎవరిని హత్య చేయటానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23న ఉరిశిక్ష వేయడం జరిగింది దేశం కొరకు ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు శఖ్ దేవ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగటమే నేటి యువత కర్తవమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం నర్సిరెడ్డి పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ , దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, పాక లింగయ్య ఊట్కూరి మధుసూదన్ రెడ్డి భూతం అరుణ పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, మారగోని నగేష్, గంజి నాగరాజు, కందుల అశోక్ ,మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, శంకర్ నరేష్ కిరణ్ కార్తీక్ రాజేష్ లావణ్య సర్దార్ అలీ వెంకన్న ఆవుల గిరి, సైఫ్ ఉమా మంజుల తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలి

### బుడిగ వెంకటేష్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు

దేవరకొండ మార్చి 23 వార్తా మిర్రర్ భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు.ఆదివారం నాడు స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ రవిఅస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ షహీద్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని అన్నారు.భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడారని అన్నారు.దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లు తమ జీవితాలను తునప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు.కానీ నేటి యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా భగత్ సింగ్ కోరుకున్నటువంటి స్వేచ్ఛ సమానత్వం విద్య,ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.విథ్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హాస్టల్ సమస్యలు డైట్ మెస్ చార్జీలు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు




యువతకు యూత్ డిక్లరేషన్ అమలు చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ మండల కార్యదర్శి రాజేష్,తరుణ్,దత్తు,గాంధీ,ఆర్.శ్రీకాంత్, ప్రదీప్,హనుమ,ఎం శ్రీకాంత్, నగేష్,శేషి, మనోహర్,భాను, అశోక్, ఆంజనేయులు,శంకర్,శివ, గణేష్, మహేందర్, అఖిల్, అన్వేష్, సందీప్, సుందర్, జామిర్, శోభన్,ఫెరోజు, అక్బల్లి, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం

### భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి:

### భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

దేవరకొండ మార్చి 23 వార్తా మిర్రర్ :ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి.... భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారి కంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయి మెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పునుంతల వెంకటయ్య,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జూలూరి జ్యోతిబస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోగిల్లా వెంగళయ్య,రైతు సంఘం నాయకులు మారెడ్డి కృష్ణారెడ్డి,బయ్యా అంతయ్య,రామావత్ పర్మ,ఎన్ వెంకటయ్య,మహమ్మద్ నాసిమ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్లె కిరణ్,వి రమేష్,ఆర్ సిద్దు,ఆర్ కిరణ్,పి శ్రీకాంత్,కె శివ,ఎస్ చరణ్,కె ప్రణేష్,ఆర్ శ్రీశాంత్,ఆర్ శివాజీ,ఎం తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం హర్షనీయం

## కిష్టంపేట యువజన కాంగ్రేస్ అధ్యక్షులు కొమురవెల్లి శరత్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 23

బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని కిష్టంపేట యువజన అధ్యక్షులు కొమురవెల్లి శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టినందుకు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లుకు న్యాయస్థానాల్లో ఆటంకాలకు అవకాశం ఉన్నందున భారత రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు ద్వారా బిసిలకు స్థానిక సంస్థలు, విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేయడం అభినందనీయమని అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మక మని, తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని శరత్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ పేరుతో

## ప్రతి గ్రామంలో యాత్ర చేపట్టాలి..బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..మార్చి : 23 ...

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ పేరుతో ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో, రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలని కోరుతూ ఆదివారం ఉదయం ఆరాంఘర్ లోని గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొని పలు సూచనలు చేసిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి వీర్లపల్లి శంకర్ కసిరెడ్డి నారాయణరెడ్డి . జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి జిహెచ్ఎంసి మాజీ కో ఆప్షన్ మెంబెర్ మల్లారపు శాలిని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఈ సి శేఖర్ గౌడ్ గజ్జి భాస్కర్ యాదవ్ దేప భాస్కర్ రెడ్డి దాసర్లపల్లి శ్రీపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల, మున్సిపాలిటీ ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగిందిలి.



## దేవరకొండ లోని సిడబ్ల్యూఎస్

## ఆధ్వర్యంలో అమ్మాయిలకు తల్లిదండ్రులకు అవగాహన

దేవరకొండ మార్చి 23 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలోని సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇంప్లిమెంటరీ కార్యక్రమా న్ని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైనంపల్లి బోడ్డుపల్లి కోర్ర తండా శకృ తండా కమలాపూర్ అమలకు చెందిన ఒక వయస్సు అమ్మాయిలకు వారి తల్లిదండ్రులకు మహిళలపై జరుగుతున్న హింస వివక్షత ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు వాటిని ఎలా అధిగమించాలి ప్రస్తుత సమాజంలో చూపుని ముందుకు వెళ్లాలంటే తల్లిదండ్రుల సహకారం ఏ విధంగా ఉండాలో వారి యొక్క పాత్ర ఏమిటో ఈ కార్యక్రమంలో వారికి వివరించారు. అబ్బాయిలు పాఠశాల మధ్యలోనే మాన్పించడం బాల్యవివాహాలు చేయడం వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాల్లో వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ సెల్ ఫోన్ ఎక్కువగా వాడటం పట్ల ఎదురయ్యే ఇబ్బందుల గురించి సుదీర్ఘంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు యాదయ్య సిడబ్ల్యూఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దాతృత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 23

చౌటుప్పల్ మండల కేంద్రంలోని గోశిక గణేష్ కుమార్ అనారోగ్య పరిస్థితుల కారణంగా తోటి సహచర మిత్రులు కలిసి సహచర మిత్రునికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గత మూడు నెలలుగా అనారోగ్య కారణాలతో బాదపడుతూ ఇబ్బంది పడుతున్న సహచర మిత్రునికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతో కొంత చేయూత అందించాలనే ఉద్దేశ్యంతో కొంత ఆర్థిక సహాయం రూ.1,10,000 సహచర మిత్రునకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతోటి సహచర మిత్రులు వరగంటి శ్రీనివాస్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,దేప రాజు,గోశిక భాస్కర్,బడుగు రవికుమార్,కోణం శ్రీనివాస్,గట్టు వినోద్, బోయపల్లి కరుణాకర్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి,గంజి కృష్ణ,కంచర్ల వెంకటరెడ్డి,కంచరకుంట్ల ఉదయ భాస్కర్ రెడ్డి, తడకమళ్ళ శివకుమార్, మరియు గోశిక బాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం

## జన్మదిన వేడుకలు జరుపుకున్న ఓయూ జేఏసీ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 23....తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు ఓయూ జెఎసి నాయకులు బోనాల నాగేష్ ఆధ్వర్యంలో 40 కేజీల కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో తన నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండి.అయాజ్ దాసరి ప్రవీణ్, బండారు ప్రశాంత్ రెడ్డి, ఎఎస్. కె.బాబర్, గణపక నవీన్, వడ్డే ప్రశాంత్, వలందస్ నవీన్, బుర్ర కిషోర్, మేడి చింటూ తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్ లో వ్యక్తి ఆత్యహత్య



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 23...కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి అత్యహత్య చేసుకొన్న సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గంగాధర్, స్థానికుల కథనం ప్రకారం. వనపర్తి జిల్లా పాలమూరుకు చెందిన చంద్రయ్య కుమారుడు ఎ. రాజు(45) లాలాపేట్ వినోభానగర్ బస్తీలో తన భార్య, ముగ్గురు పిల్లలతో ని వాసముంటూ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా తరుచు మధ్యం సేవిస్తు కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో తరుచు భార్య, భర్యల మధ్య గొడవలు జరుగుతుండేవి ఈ క్రమంలో ఇటీవల కూడా గొడవలు వడ్డారు. ఈ క్రమంలో ఆదివారం భార్య, పిల్లలు బయటకు వెళ్లారు. మధ్నాహ్నాం ఇంటి తలుపులు పెట్టి ఫ్యాన్కు ఉరివేసుకొని అత్యహత్యకు పాల్పడ్డాడు. దీంతో ఇంటి యజమాని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్కు పంపించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని ఘనంగా సన్మానించిన బొజ్జయాదగిరి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 23: హైదరాబాద్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలను చేపట్టిన జాన్ వెస్లీ దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి నేతృత్వంలో జాన్ వెస్లీ కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. అనంతరం బొజ్జ యాదగిరి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దళతులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పేదల పక్షాన వని చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. అదేవిధంగా దళిత జన సమితి ముందుండి అనేక పోరాటాలు చేస్తున్న తరుణంలో సీపీఎం పార్టీ మద్దతు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి చంద్రమోళి, రాష్ట్ర కార్యదర్శి భావండ్లపల్లి గంగాధర్, డిజేఎస్ రాష్ట్ర నాయకులు ఎదునూరి సంపత్,రి అశోక్, గంధమాల కిష్టయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.